


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 28, జులై 2026 | సంపుటి :1 సంచిక : 202 | పేజీలు : 8 , వెల.2.00



ప్రతీకారం తప్పదు..

## ఉక్రెయిన్‌కు ఇరాన్ తీవ్ర హెచ్చరిక..

కాస్పియన్ సముద్రంలో తమ నౌకపై ఉక్రెయిన్ జరిపిన దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌కు చెందిన వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ చేసిన దాడిలో ఒక నావికుడు మరణించగా, మరకొరు గాయపడ్డారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధమైన చర్యగా అభివర్ణించిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ, దీనికి తగిన ప్రతీకారం తప్పదని స్పష్టం చేశారు ).కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేసింది.

2



విద్యార్థులపై దాడులు..

## ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందే

దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు.

2



2

హైడ్రా కమిషనర్

## రంగనాథ్‌ను.. పదవి నుంచి తొలగించండి: హైకోర్టు

లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) ఆదేశాలు జారీ చేసింది.

# పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు..

- 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'లో మార్పులివే..
- ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం
- మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు
- యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది
- ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష
- ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు



నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణలతో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

వార్త 2లో








కేసీఆర్.. సింగరేణికి తీరని

## ద్రోహం చేశారు: కిషన్ రెడ్డి



దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ(చీూజ) కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు.

వార్త 2లో



2

విదేశీ యువతిపై అసభ్య

## ప్రవర్తన.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై కేసు

ఆ పార్టీ బిల్లు చెల్లించిందెవరు?..

## సుప్రీంకోర్టు న్యాయవాది ఫైర్..



2

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తర్వాత కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు, కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి. సోషల్ మీడియా మొత్తం వారి వీడియోలతోనే నిండిపోయింది. కేంద్ర మంత్రి రాజీనామా అనంతరం సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకాతో పాటు కార్యకర్తలు కూడా పెద్దఎత్తున పార్టీ చేసుకున్నారు. తాజాగా వెలుగులోకి వచ్చాయి.

## మతం మార్చుకుంటే ఎస్సీ హోదా కోల్పోతారు: సుప్రీం

ఢిల్లీ:

మత మార్పిడితో ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు తెలిపింది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ హోదా వర్తించదని సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ, సిక్కు, బౌద్ధం తప్ప ఇతర మతాలకు మారితే ఎస్సీ స్టేటస్ రద్దు అవుతుందని పేర్కొంది.



క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తిరిగి హిందూ, సిక్కు, బౌద్ధంలోకి వస్తేనే హోదా పునరుద్ధరణ జరుగుతుందని వివరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. మార్చి 2026 తీర్పుపై రివ్యూ పిటిషన్ ను తిరస్కరించింది.

## 26 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాం: భట్టి

హైదరాబాద్:

దేశంలో ఏ రాష్ట్రంలోనూ విద్యార్థులు అల్పాహార పథకం కార్యక్రమం లేదని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. ఖాళీ కడుపుతో విద్యార్థులు ఎవరూ ఉండవద్దని ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. హరేకృష్ణ ఫౌండేషన్ నిర్వహించిన హోమంలో భట్టి పాల్గొన్నారు. హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మధిరలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 26 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నా మని, రాబోయే 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయబోతున్నా మని భట్టి తెలియజేశారు.





2

## దేశవ్యాప్తంగా అన్ని కేసులు ఉపసంహరించుకోవాలి

# పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు..

## ప్రతీకారం తప్పదు.. ఉక్రెయిన్‌కు ఇరాన్ తీవ్ర హెచ్చరిక..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాస్పియన్ సముద్రంలో తమ నౌకపై ఉక్రెయిన్ జరిపిన దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్‌కు చెందిన వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ చేసిన దాడిలో ఒక నావికుడు మరణించగా, మరకొరు గాయపడ్డారు. ఈ ఘటనను ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధమైన చర్యగా అభివర్ణించిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ, దీనికి తగిన ప్రతీకారం తప్పదని స్పష్టం చేశారు ).కాస్పియన్ సముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ దాడి కారణంగా భారీ పేలుడు సంభవించి ఒక నావికుడు మరణించగా, మరో వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన టెహ్రాన్, ఉక్రెయిన్ దౌత్య ప్రతినిధిని పిలిపించి వివరణ కోరింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ.. 'ఈ దాడికి తగిన సమాధానం చెబుతాం' అని అన్నారు . ఇజ్రాయెల్ చెప్పడంతోనే ఉక్రెయిన్ ఈ చర్యకు పాల్పడిందని, యూరప్‌ను విస్తృత యుద్ధంలోకి లాగడమే ఈ దాడి వెనుక ఉద్దేశమని అరాఘ్చీ వ్యాఖ్యానించారు (×త్ఘుఅ తీమ్ఘుశ్రీఖ్ఘుఅశీఅ). కాగా, రష్యాకు సైనిక సామగ్రి తరలిస్తున్న నౌకలపై తమ బలగాలు దాడులు చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. కాస్పియన్ సముద్ర మార్గాన్ని రష్యా-ఇరాన్ సైనిక సహకారం కోసం ఉపయోగిస్తున్నారని, అందుకే ఈ దాడులు చేపట్టామని పేర్కొన్నారు.

## విద్యార్థులపై దాడులు.. ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందే ఎంపీ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు.బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పెల్లెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏకే-47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను.. పదవి నుంచి తొలగించండి: హైకోర్టు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది.అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

### హైకోర్టుకు రంగనాథ్ క్షమాపణలు..

ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

## కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారు: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ(చీూజ) కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'లో మార్పులివే..

### ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం

### మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు

### యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది

### ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష

### ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు





ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణలతో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

### 2024 చట్టంతో పోలిస్తే కొత్త మార్పులివే..

ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది.ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది.ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది.పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు.కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి.హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారుఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు.కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## విదేశీ యువతిపై అసభ్య ప్రవర్తన.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై కేసు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కొండాపూర్ ప్రాంతంలో విదేశీ యువతి పట్ల ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నెదర్లాండ్స్‌కు చెందిన యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ను కలిసేందుకు మార్చి నెలలో భారత్‌కు వచ్చింది. సదరు యువతి.. తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నివసిస్తుండగా, అదే ఇంట్లో మరో యువకుడు ఆదిత్య ఆనంద్ ఉంటున్నాడు. అతడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బాయ్‌ఫ్రెండ్ ఇంట్లో లేని సమయంలో ఆదిత్య ఆనంద్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని నెదర్లాండ్స్ యువతి ఆరోపణలు చేసింది.యువకుడి చేష్టలతో విసిగిపోయిన యువతి.. భారత్ నుంచి తిరిగి నెదర్లాండ్స్‌కు వెళ్లి అక్కడి ఎంబసీకి ఫిర్యాదు చేసింది. మూడు రోజుల క్రితం యువతి తిరిగి హైదరాబాద్‌కు వచ్చింది. జరిగిన విషయాలన్నింటినీ గచ్చిబౌలి పోలీసులకు వివరించింది. యువతి ఫిర్యాదు ఆధారంగా ఆదిత్య ఆనంద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ప్రస్తుతం యువకుడు పరారీలో ఉన్నాడు. యువకుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## దేశవ్యాప్తంగా అన్ని కేసులు ఉపసంహరించుకోవాలి: సౌరవ్ దాస్

ఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కేంద్రం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవట్లేదని కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ ఆరోపించారు. నిరసనకారులపై కేసులు ఉపసంహరించుకుంటామని చెప్పారని అన్నారు. సౌరవ్ దాస్ కీలక ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో నిరసకారులపై కేసులు పెడుతున్నారని, కేసులు పెట్టినట్లు పలు రాష్ట్రాల నుంచి తమకు సమాచారం వస్తోందని, కేసుల గురించి సిజెపి లాయర్లను సంప్రదిస్తుందని సూచించారు. ప్రత్యేకించి అసోం, బెంగాల్, బిహార్ లో ఎక్కువ కేసులు పెట్టారని, ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని మంత్రులకు గుర్తుచేస్తున్నామని అన్నారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా అన్ని కేసులు ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నమ్మకంతో ఆందోళన విరమించామని తెలిపారు. కేసులపై మాటతప్పడం నమ్మకం ద్రోహమని, కేసులు పెటడం లక్షలాది విద్యార్థులను వంచించడమేనని మండిపడ్డారు. కేంద్రం చేసిన నమ్మకద్రోహాన్ని యువత అంగీకరించదని సౌరవ్ దాస్ హెచ్చరించారు.

## ఆ పార్టీ బిల్లు చెల్లించిందెవరు?.. సుప్రీంకోర్టు న్యాయవాది ఫైర్..

ఢిల్లీ:

కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తర్వాత కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు, కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి. సోషల్ మీడియా మొత్తం వారి వీడియోలతోనే నిండిపోయింది. కేంద్ర మంత్రి రాజీనామా అనంతరం సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకాతో పాటు కార్యకర్తలు కూడా పెద్దఎత్తున పార్టీ చేసుకున్నారు. ఓ హోటల్‌లో వారంతా సంబరాలు చేసుకున్న వీడియోలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. బాలీవుడ్ పాటలకు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకా డ్యాన్సులు చేస్తున్న వీడియోలు వైరల్‌గా మారాయి.సీజేపీ నేతల పార్టీపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ స్పందించారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టి పలు విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకా వేడుకల తీరును న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ విమర్శించారు. హోటల్‌లో పార్టీ చేసుకోవడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. 'నిజంగానా?.. సీజేపీ నాయకత్వం హోటల్‌లో విజయోత్సవం జరుపుకుంటోందా..!, ఢిల్లీలో రోజుల తరబడి హింసాకాండ జరిగిన తర్వాత ఈ యువ కార్యకర్తలమని చెప్పుకునే వారు డ్యాన్సులు చేస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు. అలాగే ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఆందోళనల వెనుక ఉన్న ఆర్థిక వనరులపైనా జెఠ్మలానీ ప్రశ్నలు లేవనెత్తారు. ఢిల్లీ ఆందోళనల సమయంలో సీజేపీ నేతలు, కార్యకర్తల ప్రయాణం, ఆహారం, వసతి, లాజిస్టిక్స్ వంటి వాటికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీని అట్టుడికించిన వారికి ఆర్థిక సహాయం ఎవరు చేశారంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే ఈ పార్టీ జరిగినట్లు తెలుస్తోంది.



## నేను వస్తా.. న్యూయార్క్ మేయర్ హెచ్చరికలకు నెతన్యాహు సవాల్..

న్యూయార్క్

మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఘాటైన కౌంటర్ ఇచ్చారు. నెతన్యాహు ఓ యుద్ధ నేరస్థుడని, అతడు న్యూయార్క్‌కు వస్తే కచ్చితంగా అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తామని మమ్దానీ ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలను తాజాగా నెతన్యాహు తీవ్రంగా తప్పుపట్టారు.సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు హాజరయ్యేందుకు న్యూయార్క్‌కు తప్పకుండా వస్తానని నెతన్యాహు స్పష్టం చేశారు. గాజా యుద్ధానికి సంబంధించి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (×జజ) జారీ చేసిన అరెస్టు వారెంట్‌ను ప్రస్తావిస్తూ, మేయర్ ఇటీవల నెతన్యాహును యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఆయన న్యూయార్క్‌కు వస్తే అరెస్టు చేసే మార్గాలను పరిశీలిస్తామని చెప్పారు. అయితే, ఆ తర్వాత అలాంటి అరెస్టు చేయడానికి నగర పాలక సంస్థకు నేరుగా చట్టబద్ధ అధికారం లేదని కూడా ఆయన అంగీకరించారు మమ్దానీ వ్యాఖ్యలపై స్పందించిన నెతన్యాహు, ఆయనది ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రయత్నమని ఆరోపించారు తనపై ఉన్న ఐసీసీ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొంటూ, వాటిని రాజకీయ ప్రేరేపిత చర్యలుగా అభివర్ణించారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాల్గొనేందుకు తాను న్యూయార్క్‌కు వస్తానని, ఎలాంటి బెదిరింపులకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు.



# ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్

### ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం



### ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,**

క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు. దరఖాస్తు పక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ను యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ప్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు. క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అర్హుల సంఖ్య అందుబాటులో ఉన్న ప్లాట్ల కంటే ఎక్కువగా ఉంటే లాటరీ విధానంలో కేటాయింపులు చేపడతారని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌లో ప్లాట్ ధర రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండగా, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని స్పష్టం చేశారు. మిగిలిన మొత్తంలో లబ్దిదారుడు తన వాటాగా రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

# రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

### మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,**

దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి,



వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఫరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్ధవంతంగా పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు. 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అబద్ధాలతో ఆగమాగం అవుతున్న కడియం

### ఆనాడు కాళేశ్వరాన్ని పొగిడి..ఇప్పుడు విమర్శలా

### దేవాదులకు అసలు వినాశకర్తవు నీవే

### మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**జనగామ,**

ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అద్భుతం, వరప్రదాయని, మానస పుత్రిక అని పొగిడిన కడియం శ్రీహరి, నేడు మాటమార్చి కాళేశ్వరం కాదని కూలేశ్వరం అనడం ఆయన నైజానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. దేవాదులకు కడియం సృష్టికర్త కాదని, వినాశక కర్త అని ధ్వజమెత్తారు. స్టేషన్ ఘనపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో తిరుగుతూ కడియం శ్రీహరి అబద్దాలు మాట్లాడుతూ ఆగమాగం



అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటలన్నీ చిన్నపిల్లల చిలిపి చేష్టలు, కారుకూతల్లాగే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణను ఎండబెడుతూ ఆంధ్రప్రదేశ్ కి నీటిని దోచిపెట్టేలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని, 16 రిజర్వాయర్లకు నీరందించే కల్పతరువు అని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు చెడ్డపేరు తేవడానికే కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఇప్పుడు కేంద్రానికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులపైనా, రైతుల సమస్యలపైనా కనీస అవగాహన లేదని రాజయ్య దుయ్యబట్టారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన వల్ల కరువు వస్తే, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి వల్ల కరువు వచ్చిందని వ్యాఖ్యానించారు. నకిలీ కాంగ్రెస్‌లోకి వెళ్లిన కడియం శ్రీహరి, ఎమ్మెల్యేగా ఉండి కూడా పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. కడియం కేవలం కమిషన్లు వచ్చే పనులపైనే దృష్టి పెడతారని, కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుల అంచనాలు పెంచిన చరిత్ర ఆయనదని తీవ్ర ఆరోపణలు చేశారు. నియోజకవర్గానికి ఎవరు ఎంత చేశారనే దానిపై బహిరంగ చర్చకు రావలసిందిగా కడియం శ్రీహరికి రాజయ్య సవాల్ విసిరారు. నేను చేసిన అభివృద్ధి పనులపై, నువ్వు చేసిన పనులపై చర్చకు సిద్ధం.. స్టేషన్ ఘనపూర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు రావాలని సవాల్ చేశారు. అలాగే అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులకు పదవులు రాకుండా కడియం అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఎక్కువ మాట్లాడకుండా కుక్కిన పేనులాగా ఉండు బిడ్డా అంటూ కడియం శ్రీహరికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.

# రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

### వేదవతిని త్వరగా పూర్తి చేసి లిఫ్ట్ చేస్తాం

### జొన్నగిరిని స్వర్ణగిరిగా మారుస్తాం

### రాయలసీమ స్టీల్స్‌తో యువతకు ఉపాధి కల్పిస్తా

### కర్నూలు పర్యటనలో సిఎం చంద్రబాబు హామీ

**కర్నూలు**

కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీ-నీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధ పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఫరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాలో ఆలూరు 18 శాతం వెనుకబడి ఉందని సభలో ప్రజలు చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఫోన్లకే పరిమితం కావడం సరికాదన్నారు. ÷ష్ట్రంలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందంటూ సీఎం మండిపడ్డారు. బాబాయిని గొడ్డలితో చంపి, ఆ నిందను తనపై వేసేందుకు ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఎవరు గొడ్డలి ఎత్తినా ఆ చేయి లేకుండా పోతుందని హెచ్చరించారు. తాము అందించే 'సూపర్ సిక్స్' పథకాలతో అభివృద్ధి, సంక్షేమం సమతులంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# వియత్నాం బోటు ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

### ఎంబసీతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశం

**హైదరాబాద్,**

యత్నాంలో జరిగిన బోటు ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధజత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మృతిచెందారనే సమాచారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తెలుసుకోవాలని సీఎం సూచించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. బాధితులకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. బాధితుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. 4 హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. సమాచారం కోసం వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# నత్తనడకన సర్ డిజిటైలేషన్

### కేవలం 65 శాతం మాత్రమే

### పూర్తయినట్లు సమాచారం

**హైదరాబాద్,**

రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియకు సంబంధించిన డిజిటలైజేషన్ నత్తనడకన సాగుతున్నది. మరోవైపు అధికారులేమో 90 శాతం పూర్తయిందంటూ ప్రకటనలు ఇస్తున్నారు. బిఎల్‌వోలు తమ ఇంటికి రాలేదని, తమకు ఫారాలు ఇవ్వలేదని పలుచోట్ల నుంచి వరుస ఫిర్యాదులు అందుతున్నాయి. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారమ్ ల పంపిణీ దాదాపు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పక్రియ మందకొడిగా నడుస్తున్నది. ఆదివారం సాయంత్రం వరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) కార్యాలయానికి అందిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా 2,19,23, 435 ఈఎఫ్‌ల 64.81 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. గ్రామీణ జిల్లాలతో పోలిస్తే ఎకువ ఓటర్లున్న నగర, ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాల్లో ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ మెల్లగా సాగుతున్నది. మేడ్చల్ మలాజిగిరి జిల్లాలో అత్యంత తకువగా 37.30శాతం ఈఎఫ్‌లు మాత్రమే డిజిటలైజ్ కాగా, హైదరాబాద్ జిల్లాలో 39.59శాతం , రంగారెడ్డి జిల్లాలో 48.52శాతం ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పూర్తయింది. వీటితో పోలిస్తే గ్రామీణ జిల్లాలు చాలా ముందంజలో ఉన్నాయి. ఇప్పటివరకు 88.43? ఈఎఫ్‌ల డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో సిద్దిపేట (83.55శాతం), నల్లగొండ (82.74శాతం), కుమ్రంభీం ఆసిఫాబాద్ (81.63శాతం) జిల్లాలు ఉన్నాయి.

# గ్రీవెన్స్ డేలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్

### సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అందిన ఫిర్యాదులను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.ప్రజలు ఎలాంటి భయం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రజల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజలకు మరింత



చేరువై శాంతిభద్రతలను పరిరక్షిస్తూ పారదర్శకమైన సేవలను అందించడమే రామగుండం పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# షర్మిళకు సీరియస్..
# లైట్ తీసుకున్న జగన్

హైదరాబాద్, జూలై 27, (అర్జున్ సమాచారం ప్రతినిధి జూలై,27)

**షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్‌కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం.**

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది.ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారం పోయిన తర్వాత కూడా పాత కక్షలను మనసులో పెట్టుకుని, సొంత చెల్లెలు పట్ల ఇంతటి కఠిన వైఖరి ప్రదర్శించడం ఏమాత్రం సమంజసం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తోడబుట్టిన చెల్లెలు ఆసుపత్రిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు ఒక అన్నగా ఉండాల్సిన కనీస నైతిక బాధ్యతను, మానవత్వాన్ని కూడా జగన్ విస్మరించడం ఆయన వ్యక్తిగత రాజకీయ శైలిపై తీవ్రమైన మచ్చగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం, కక్షసాధింపుల కోసం బంధాలను కూడా పూర్తిగా తెంచుకునే స్థాయికి దిగజారారనే అపవాదును ఈ ఘటన ద్వారా జగన్ మూటగట్టుకుంటున్నారని, ఇది భవిష్యత్తులో ఆయన రాజకీయ జీవితానికి మరింత నష్టం చేకూరుస్తుందని విమర్శకులు మండిపడుతున్నారు.



## సంపాదకీయం...

# అస్తవ్యస్త విద్యావ్యవస్థపైనే ఆగ్రహం

**బొద్దింకల పార్టీ ఎట్టకేలకు మోడీ ప్రభుత్వ మొండితనాన్ని ఎండగట్టడంలో విజయం సాధించింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వ్యవహారం తప్ప, పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ. కోటి పరిహారం, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం డిమాండ్లకు కేంద్రం అంగీకరించింది. ఇక ధర్మేంద్ర విషయమై నిర్ణయానికి రేపు మధ్యాహ్నం వరకు గడువు కోరింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీలు లభించడంతో పర్యావరణ ఉద్యమ నాయకుడు వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను గురువారం రాత్రి విరమించిన సంగతి తెలిసిందే. శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం పేపర్ లీకేజీల నివారణకు పటిష్టమైన ముసాయిదా బిల్లును రూపొందించింది. ఈ పరిణామాల సంగతి ఎలా ఉన్నా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ ప్రధాన డిమాండ్ ధర్మేంద్ర ప్రధాన్ తప్పనిసరిగా రాజీనామా చేయాలన్నదే. అలాగే కాంగ్రెస్ తదితర విపక్షాలు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేస్తేనే పార్లమెంట్‌లో చర్చల్లో పాల్గొంటామని ఘంటాపథంగా వెల్లడించిన నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సిందే. విద్యారంగ అస్తవ్యస్త పరిస్థితిపైనే కాక్రోచ్ జనతా, ఇతర యువ విద్యార్థుల, తల్లిదండ్రుల ఆగ్రహం. అందుకనే ఎన్ని ఆంక్షలు, నిషేధాలు అడ్డంకి అయినా వాటిని ఛేదించుకుని జంతర్‌మంతర్‌కు లక్షలాది మంది తరలి వచ్చి ఆందోళనలో పాలుపంచుకోవడం బహుశా ఇటీవల కాలం లో ఎప్పుడూ జరగలేదు. విద్యావంతులైన యువతలో పేరుకుపోయిన నిరాశా నిస్పృహలే ఆందోళన జ్వాలలకు ఆజ్యం పోస్తున్నాయి.**

ఈ నిరసనలకు దారి తీసిన అవకతవకలపై మోడీ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవలసింది పోయి వారిని దేశద్రోహులుగా ముద్రవేసే రాజకీయ కుట్రకు మళ్లీ తెరతీసింది. విద్యారంగంపై నిజాయితీతో కూడిన చర్చలకు దూరంగా ఉండడం, బాధ్యత వహించకుండా తప్పించుకోవడం మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మొదటి నుంచి అనుసరిస్తున్న విధానాలు. ఎవరితోనూ ఏకాభిప్రాయం కోరకుండా, పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా కావాలనే ప్రభుత్వం జాతీయ విద్యావిధానం 2020ని తీసుకు వచ్చింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) పార్లమెంట్‌కు జవాబుదారీ లేని ఒక వ్యవస్థగా రూపొందించింది.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# ఏషియన్ గేమ్స్ క్వార్టర్స్‌కు భారత జట్లు

జపాన్‌లో సెప్టెంబరు 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరగనున్న ఏషియన్ గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్?కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో క్రికెట్ మ్యాచ్‌లను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 2023లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్‌లుగా ఈ ఈవెంట్‌లో బరిలోకి దిగబోతున్నాయి. పురుషుల విభాగంలో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక టాప్ సీడ్ జట్లుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన 4 క్వార్టర్ ఫైనల్స్ బెర్తుల కోసం మొత్తంగా 6 జట్లు పోటీ పడుతున్నాయి. గ్రూప్–ఏలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్.. గ్రూప్–బీలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు టాప్–8కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 28న భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 1న సెమీ ఫైనల్స్, 3న కాంస్య పతక మ్యాచ్ జరగనుంది. ఇక అదే రోజు గోల్డ్ మెడల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. మరోవైపు మహిళల విభాగంలో 8 జట్లకు డైరెక్ట్ నాకౌట్ విధానంలో సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో భారత్, బంగ్లాదేశ్‌తో చైనా, శ్రీలంకతో మలేషియా, పాకిస్థాన్‌తో థాయ్‌లాండ్ తలపడనున్నాయి.




# మళ్లీ ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్‌గా జో రూట్!

అంతర్జాతీయ క్రికెట్ నుంచి బెన్ స్టోక్స్ అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇంగ్లాండ్ టెస్టు జట్టుకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ సమయంలో టెస్ట్ జట్టు డిప్యూటీగా, వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా ఉన్న హ్యారీ బ్రూక్ వైపే ఈసీబీ మొగ్గుచూపుతుందని అంతా భావించారు. అతడికే టెస్ట్ కెప్టెన్సీ ఇస్తుందని అంచనా వేశారు. కానీ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అందుకు సిద్ధంగా లేదని సమాచారం. సీనియర్ ప్లేయర్ జో రూట్‌కు టెస్ట్ కెప్టెన్సీ అప్పగించాలని ఈసీబీ భావిస్తోందట.వచ్చే ఏడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ వరకు జో రూటే ఇంగ్లాండ్ టెస్ట్ జట్టును నడిపించే అవకాశం ఉందని 'ది అథ్లెటిక్' నివేదించింది. ఆగస్టు 19 నుంచి పాకిస్థాన్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్ నుంచి రూట్ కెప్టెన్సీ ప్రయాణం మళ్లీ మొదలుకానున్నట్లు సమాచారం.

# మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్

### మయాంక్ ప్రదర్శనతోనే విజయం సాధించాం

### టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

మయాంక్ యాదవ్ అద్వితీయమైన బౌలింగ్ ప్రదర్శనతోనే జింబాబ్వేతో తొలి టీ20లో విజయం సాధించామని టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. మయాంక్ అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో విజయానికి ఫ్లాట్‌ఫామ్ సెట్ చేశాడని, ఆ తర్వాత వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో పనిని పూర్తి చేశాడని పేర్కొన్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం సంతోషంగా ఉందని చెప్పాడు. 'కెప్టెన్‌గా తొలి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఇంతకంటే ఆనందమైన విషయం మరొకటి లేదు. మా ఆటగాళ్లు ప్రణాళికలను అమలు చేసిన తీరు చాలా బాగుంది. ముందే చెప్పినట్లుగా పిచ్‌లో బౌన్స్ ఉంది. ముఖ్యంగా హార్డ్ లెంగ్త్ నుంచి మంచి బౌన్స్ లభించింది. మ్యాచ్ ప్రారంభంలో బౌన్స్‌లో వైవిధ్యం కూడా కనిపించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ పిచ్ తీరు దాదాపు ఒకేలా ఉంది. కానీ మయాంక్ యాదవ్ మాకు అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. అతను తన లెంగ్త్‌ను నియంత్రిస్తూ.. ప్రత్యర్థి బ్యాటర్లకు పరుగులు తీసే అవకాశం ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత పవర్ ప్లేలో వైభవ్ సూర్యవంశీ వచ్చి మాకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. జింబాబ్వేను ఆలౌట్ చేయాలని అనుకోలేదు. ఏ జట్టులోనైనా సరే.. ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లి గౌరవప్రదమైన స్కోర్ అందించే బ్యాటర్ ఒకరు ఉంటారు. వాళ్లు పిచ్ పరిస్థితులను బాగా అర్థం చేసుకొని, భాగస్వామ్యాలు నెలకొల్పడం ప్రారంభించారు. నేను మాత్రం బౌలర్లందర్నీ రొటేట్ చేశాను. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడాలని భావించాను.వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ అద్భుతంగా ఉంది. అతను ఫియర్‌లెస్ యంగ్ బ్యాటర్. అతను ఆడిన విధానం అసాధారణం. అతనికి ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ఇక్కడి పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. అండర్ 19 ఫైనల్లో అతను 175 పరుగులు చేశాడనుకుంటా. అందుకే మైదానంలోకి అడుగుపెట్టగానే అతనిలో అపారమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. అతని బ్యాటింగ్ చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్‌కి ఇది చాలా మంచి ఆరంభం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలి

## ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం డిమాండ్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**

తెలంగాణ ఉద్యమకారులకు ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, మంథని డివిజన్ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యమకారుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలను ప్రారంభించడంతో పాటు నిరుద్యోగులుగా ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్ సదుపాయం అందించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేకే కమిటీ ఏర్పాటు స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా ఉద్యమకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గోపగోని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, జిల్లా నాయకులు మల్లేష్, నిమ్మతి ఆశాలు, మండల నాయకులు అత్తె చంద్రమౌళి, ఉద్యమకారులు కలవేల బాలమల్లు, మల్యాల రాజయ్య, బిక్కినేని సుధాకర్ రావు, శేరు స్వామి, తీర్థాల కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈపీఎఫ్--ఈఎస్ఐసీ పథకాలపై అవగాహన సదస్సు

## సింగరేణి ఆర్జీ--3 ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**

సింగరేణి రామగుండం--3 ఏరియాలోని ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐసీ పథకాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలను పూర్తిగా తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ కరీంనగర్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జి. నరేష్, సీనియర్ అసిస్టెంట్ ఎన్. శ్రీధర్, రామగుండం ఈఎస్ఐసీ మేనేజర్ ఆర్. శ్రీకర్, అసిస్టెంట్ మేనేజర్ కిరణ్ కుమార్ పాల్గొని ఈపీఎఫ్, ఈఎస్ఐసీ పథకాల ప్రయోజనాలు, ఉద్యోగుల హక్కులు, సామాజిక భద్రత, వైద్య సేవలు, పెన్షన్, బీమా, నామినేషన్, క్లెయిమ్ ప్రక్రియలపై సమగ్రంగా వివరించారు. ఉద్యోగులు తమ ఈపీఎఫ్ ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ పీ. శరవణన్, కెమిస్ట్ కె. సంతోష్ రెడ్డి, డివైపీఎం వంశీధర్, సీనియర్ పీఓ రాజేశం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.పీ. వర్గీస్ ఇంజినీర్స్ కాంట్రాక్టర్స్ సంస్థ కాంట్రాక్టర్ వేముల శ్రీనివాస్ రావుతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అధికారులు ఉద్యోగుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, ఈపీఎఫ్--ఈఎస్ఐసీ పథకాల ద్వారా అందే ప్రయోజనాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

# న్యాయం జరగకపోతే ఓటు హక్కు రద్దు చేసుకుంటాం

## ఆర్డీవో, కలెక్టర్, ఎన్నికల సంఘానికి పోతారం గ్రామ బాధిత కుటుంబం వినతి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన జునగిరి మొండి తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మంథని ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌తో పాటు భారత ఎన్నికల సంఘానికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. తన నాన్నమ్మ జునగిరి నాగమ్మ మరణ ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదులు చేసినా తమ సమస్యపై ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదని పేర్కొన్నారు. దీంతో తమ కుటుంబం తీవ్ర మానసిక వేదనతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కలిగిన పౌరులమైన తమకు రక్షణ, న్యాయం, సమానత్వం అందడం లేదనే భావన కలుగుతోందని, ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లిందని అన్నారు. ఈ నేపథ్యంలో తమ కుటుంబ సభ్యుల ఓటు హక్కును రద్దు చేయడంతో పాటు తమకు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. అయితే తమ ప్రధాన డిమాండ్ జునగిరి నాగమ్మ మరణ ఘటనపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమేనని జునగిరి మొండి స్పష్టం చేశారు. తమ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ వినతిపత్రం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, బాధిత కుటుంబం విజ్ఞప్తిపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

# ఈడీ కమిటీ అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

## మంథని బస్ డిపో ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్--సీఐటీయూ ధర్నా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**



స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్--సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంథని బస్ డిపో ఎదుట సోమవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈడీ కమిటీ అంగీకరించిన అంశాలను తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మంథని డిపో కమిటీ గౌరవ అధ్యక్షుడు బూడిద గణేష్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలను యాజమాన్యం, మిగిలిన మూడు అంశాలను ప్రభుత్వం పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. 29 అంశాల పరిష్కారం కోసం యాజమాన్యం ఈడీ కమిటీని నియమించగా, కమిటీ పలు కీలక డిమాండ్లను అంగీకరించినప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రతపై కమిటీ ఏర్పాటు, కార్మికులకు అందించే అలవెన్సులను 80 శాతం పెంచడం, బ్రెడ్ విన్నర్స్ పథకం ద్వారా వచ్చిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వడం, శాస్త్రీయ పద్ధతిలో రోడ్ సర్వే నిర్వహించి డిపో మేనేజర్, రీజినల్ మేనేజర్ స్థాయిలో చర్చలు జరిపి పని భారాన్ని తగ్గించడం, పదవీ విరమణ చేసిన కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించడం వంటి అంశాలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు మలుగూరు రాజయ్య, సీఐటీయూ నాయకుడు ఆర్ల సందీప్‌తో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్య కల్పించాలి

## జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే హెచ్--143 వినతిపత్రం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**



పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్--143 జాతీయ కౌన్సిల్ సభ్యుడు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు అంకరి ప్రకాష్, టెంజు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్--143 ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 500 మంది అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు, మరో 200 మంది నాన్ అక్రిడిటెడ్ జర్నలిస్టులు ఉన్నారని తెలిపారు. వీరి పిల్లలందరికీ ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్య పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుల ఇద్దరు పిల్లల్లో ఒకరికి పూర్తిగా ఉచిత విద్య, మరొకరికి 50 శాతం రాయితీతో విద్య అందించారని గుర్తు చేస్తూ, ఈ విద్యా సంవత్సరంలో ఇద్దరు పిల్లలకు కూడా ఉచిత విద్య అందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల వినతిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్వీకరించి, జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్య అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీతో పాటు వారి సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ సానుకూల వైఖరి అవలంబిస్తున్నారని పేర్కొంటూ, జర్నలిస్టుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు 450 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందించారని, మిగిలిన అర్హులైన జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతుండడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవికుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, నల్లపు తిరుపతి, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

## కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ భారీ ధర్నా.. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**





పెద్దపల్లి నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో నష్టపోతున్న రైతులను ప్రైవేట్ ఎరువుల వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కేంద్రాల్లో రూ.266.50కు లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ దుకాణాల్లో రూ.320కు, రూ.1,350 ధర కలిగిన డీఏపీ బస్తాను రూ.1,750కు, రూ.1,400 విలువైన ఎన్‌పీకే ఎరువులను రూ.2,300 వరకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు కూడా కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రైవేట్ ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 24 గంటల నాణ్యమైన ఉచిత త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం, బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్, సలేంద్ర రాములు, విన్నం రవీందర్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనేటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# తాడిచెర్ల--2 ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

## స్థానికులకు 1000 ఉద్యోగాలు.. రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీసం ?10,000 పెన్షన్ కల్పించాలని కేంద్ర మంత్రికి వినతి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర గనులు మరియు కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామితో కలిసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి అత్యంత కీలకమైన తాడిచెర్ల--2 బొగ్గు గని ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు పనులు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిచెర్ల--2 ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు కనీసం 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పునరుద్ధరణ ప్యాకేజీ కింద సమగ్ర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన కార్మికులకు కనీస నెలవారీ పెన్షన్ ?10,000 అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. ప్రస్తుతం తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రిటైర్డ్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా సింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు గనుల విస్తరణ, గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా కేంద్ర మంత్రితో చర్చించారు. వినతులపై స్పందించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సంబంధిత ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, తాడిచెర్ల--2 ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన, పునరావాస ప్యాకేజీ అమలు, సింగరేణి పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ అంశాలపై సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం

## ఆలయ పాలకమండలి సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27:**



సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాఢమాస బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆలయ పాలకమండలి సభ్యులు సోమవారం ఆహ్వానించారు. హైదరాబాద్ సచివాలయంలో మంత్రిని కలిసిన ఆలయ పాలకమండలి ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేసి, ఆగస్టు 2న జరిగే బోనాల ఉత్సవం, ఆగస్టు 3న నిర్వహించే రంగం, ధ్వజారోహణ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు రామతీర్థ శర్మ, వేణుమాధవ శర్మ వేదమంత్రోచ్చారణలతో మంత్రి శ్రీధర్‌బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవీవర ప్రసాద్, సోనాల్, మల్లిఖార్జున్, గంటా గీత, కిరణ్ ముప్పిడి తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో ఏఐ టీచర్

**సిరిసిల్ల, జూలై 27, (అర్జున్ సమాచారం ప్రతినిధి ).**

తెలంగాణ విద్యారంగంలో మరో వినూత్న అడుగు పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలి హ్యూమనాయిడ్ రోబో టీచర్ అందుబాటులోకివచ్చింది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్‌ను పాఠశాలకు బహుమతిగా అందించారు. బెంగళూరుకు చెందిన ఇండస్ సంస్థరూపొందించిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ విద్యార్థులతో నేరుగా సంభాషించడంతోపాటు.. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.. పాఠ్యాంశాలను సులభంగావివరించడం వంటి ప్రత్యేక సామర్థ్యాలను కలిగి ఉంది. ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబోటీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆ హ్యూమనాయిడ్ రోబో టీచర్‌తో మాట్లాడేందుకు, సందేహాలు అడగేందుకు ఆసక్తిచూపగా.. కొత్త తరహా ఏఐ బోధన వారిని చాలా బాగా ఆకర్షించింది. విజువల్ ప్రజెంటేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సమాధానాలతో పాఠాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశంఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పొరేట్, ఇంటర్నేషనల్ లెవల్ టెక్నాలజీ విద్యను చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇండస్ సంస్థప్రతినిధులు వెల్లడించారు. శాస్త్ర విజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ విప్లవానికి ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ నాంది పలుకుతుందని.. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ తరహా సదుపాయాలు విస్తరించాలనిపలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ ఎమ్మెల్యేతో మాకు ప్రాణహాని

## తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు

**అనంతపురం. అర్జున్ సమాచారం ప్రతినిధి.**

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిపై వైసీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేసారు. ఎమ్మెల్యేతో మాకు ప్రాణహాని వుందని పిర్యాదు చేసారు. 24 మంది వైసీపీ నేతల అంతు చూస్తానని టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి బెదిరించారు. ఇటీవల వైసీపీ నేతలపై దాడులు, ఇళ్ల వద్ద టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి హంగామా సృష్టించారని ఆరోపించారు. తాడిపత్రి టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి, వైసీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేసారు.

# ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నేతలు కబ్జా చేస్తున్నారు..ఎమ్మెల్యే మాధవరం

**హైదాబాద్.అర్జున్ సమాచారం ప్రతినిధి.**

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వే నంబర్ 18లోని సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలంలో తెలుగు, ఉర్దూ మాధ్యమ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని 50 లక్షల రూపాయల తో ప్రణాళిక రూపొందించి ప్రహరీ గోడ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారులు కబ్జాలను అడ్డుకుని పాఠశాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురవుతున్నాయని హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాల ఉపాధ్యాయులకు ఇన్-సర్వీస్ శిక్షణ ప్రారంభం:

**భీమారం (మంచిర్యాల),అర్జున్ సమాచారం, జూలై 27 :**

భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు నిర్వహించే మండల స్థాయి ఇన్-సర్వీస్ శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణా వర్క్‌షాప్‌ను మండల విద్యాధికారి శ్రీనివాస్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల



అభ్యసన నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ రూపుదిద్దుకుందని తెలిపారు. పాఠశాలల్లో 'తొలిమెట్టు/ఎఫ్ ఎల్ ఎన్ ' (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) నాణ్యమైన అమలు, అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా చేపట్టాల్సిన 'రెమిడియల్ టీచింగ్' (సవరణ బోధన) విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడమే ఈ మూడు రోజుల శిక్షణ యొక్క ప్రధాన ప్రాధాన్యత అని ఆయన వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు (ఆర్పి లు) డి. కుమార్, అశోక్, భారతి, మరియు పుష్పలత ఉపాధ్యాయులకు వివిధ బోధనా పద్ధతులు, కృత్యాల ద్వారా బోధించే అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రాథమిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డి.ఏ.పీ. ఎరువుల అక్రమ విక్రయాలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి

**జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం జులై 27::**

జగిత్యాల జిల్లాలో రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, డి.ఏ.పీ. ఎరువుల ఎమ్మార్పీ ధర ?1,350 మాత్రమే ఉన్నప్పటికీ, కొంతమంది డీలర్లు ఒక్కో బస్తాను ?1,950 వరకు విక్రయిస్తూ రైతుల నుండి అదనంగా ?600 వసూలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఎరువులపై రైతులకు ఉన్న అత్యవసర అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు రైతులకు అందేలా అధికారులు కట్టుదిట్టమైన




చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లు, షాపు యజమానులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ వారి పక్షాన నిలుస్తుందని డా. బోగ శ్రావణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శిలు ముత్యం రెడ్డి,పాత రమేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,జిల్లా యువ మోర్చా అధ్యక్షురాలు ఇత్తడి శేఖర్,నాజ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపక అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మరియు జిల్లా, మండల పదాధికారులు ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా లయన్స్ క్లబ్





## నాగేపల్లిలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బెల్లం శ్రీను--జ్యోతి యాదవ్ సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఆర్‌జీ--3 జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం సమాజానికి చేసే గొప్ప సేవ అని అన్నారు. విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లె రామ్మూర్తి, నాగేపల్లి గ్రామ సర్పంచ్ దివ్య సుధాకర్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, రామగిరి మండలం బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం, లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచంద్రావు, నాగేపల్లి ఉప సర్పంచ్ సతీష్, లయన్స్ క్లబ్ డైరెక్టర్ శ్రీనివాస్, లయన్స్ సెంటినరి కాలనీ అధ్యక్షులు డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కమన్‌పూర్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ గుగులోత్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బకు కొత్త నాయకత్వం..

## ఆదివాసీల హక్కుల పరిరక్షణ, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం..

## సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నాయకుల హామీ

**అర్జున్ సమాచారం ప్రతినిధి. జులై 27. తాండూర్:**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీతో పాటు ఆదివాసీ విద్యార్థి మండల కమిటీలను ఘనంగా నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, గిరిజన యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంస్థను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల గౌరవ అధ్యక్షుడిగా అల్లంకొండ భీమన్న, మండల అధ్యక్షుడిగా యాపల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బుర్రా ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆదివాసీ విద్యార్థి మండల కమిటికి అధ్యక్షుడిగా పసుల ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆలకుంట అంజన్న ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులను జిల్లా, రాష్ట్ర నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల భూ, అటవీ, విద్య, ఉపాధి, సంక్షేమ హక్కుల సాధన కోసం తుడుం దెబ్బ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు తొమ్మిది తెగల ఆదివాసీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యంగా



పనిచేస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు సంస్థను విస్తరించి, ప్రతి ఆదివాసీ కుటుంబానికి అండగా నిలుస్తామని నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పెంద్రం హనుమంత్, జాతీయ ఉపాధ్యక్షుడు ఆడ జంగు, రాష్ట్ర కార్యదర్శి మండిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్సెంగ బాబురావు, జిల్లా కార్యదర్శి అరికెల శంకర్‌తో పాటు తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల నాయకులు, మండల నాయకులు, యువత, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తుడుం దెబ్బ సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, గిరిజన అభివృద్ధి కోసం మరింత సమిష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం ఆదివాసీ ఐక్యతకు ప్రతీకగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# హైడ్రా కమిషనర్ కు హైకోర్టులోఎదురుదెబ్బ

## రంగనాథ్‌ను హైడ్రా

## కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలి

## సీఎస్‌ను ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం

**హైద్రాబాద్ జులై 27. అర్జున్ సమాచారం ప్రతినిధి.**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. సెక్రటరీ ర్యాంకుస్థానంలో ఉన్న అధికారి కోర్టు ధిక్కరణ సరికాదన్న హైకోర్టు రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను ఓ ఉన్నతాధికారి ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని పేర్కొంది. కోర్టు ధిక్కరణపై హైకోర్టుకు రంగనాథ్ క్షమాపణలు చెప్పారు.




PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA




# లావణ్య త్రిపాఠిపై బాడీ షేమింగ్..

మెగా కోడలు, ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి ఇటీవల సోషల్ మీడియాలో మరోసారి చర్చనీయాంశంగా మారారు. అయితే ఈసారి ఆమె నటించిన సినిమా వల్ల కాదు.. ప్రసవం తర్వాత శరీరంలో వచ్చిన సహజ మార్పుల కారణంగా కొందరు నెటిజన్లు చేసిన బాడీ షేమింగ్ కామెంట్లు వివాదానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో లావణ్యకు మద్దతుగా అభిమానులు, పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో బలంగా స్పందిస్తున్నారు. ఇటీవల ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన లావణ్య త్రిపాఠి.. గతంతో పోలిస్తే కొంత బరువు పెరిగినట్లు కనిపించారు. దీంతో సోషల్ మీడియాలో కొందరు ఆమె రూపురేఖలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. "ఆంటీలా కనిపిస్తున్నారు" అంటూ చేసిన కామెంట్లు విమర్శలకు దారితీశాయి.





# న్యూటన్స్ థర్డ్ లా ఓ పెద్ద సర్‌ప్రైజ్

'అనగనగా' విజయం తర్వాత ఈటీవీ విన్ సంస్థలో సుమంత్ చేసిన సినిమా 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకుడు. కె.హరీశ్ నిర్మాత. ఈ నెల 31న సినిమా థియేటర్ల విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. హీరో అడివి శేష్ ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. సుమంత్ మాట్లాడుతూ "మళ్లీ రావా' తర్వాత సింగిల్ సిట్టింగ్‌తో ఓకే చేసిన కథ 'న్యూటన్స్ థర్డ్ లా'. ఇందులో ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది.ఇది థ్రిల్లరే అయినా.. సెంట్రల్ డ్రామా ఫ్యామిలీ చుట్టూనే ఉంటుంది. థియేటర్లలో ఆడియన్స్‌కి పెద్ద సర్‌ప్రైజ్ ఈ సినిమా' అని నమ్మకంగా చెప్పారు. ఆడియన్స్‌కి హయ్యస్ట్ కిక్‌ని ఇచ్చే సినిమా ఇదని, ఇంటర్వెల్‌కే ఆడియన్‌కి పైసా వసూల్ ఫీల్ వస్తుందని,క్లైమాక్స్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుందని దర్శకుడు రాజేశ్ కర్ణ చెప్పారు. ఇంకా ఈటీవీ విన్ ప్రతినిధులు సాయికృష్ణ, భరణ్, నటి నేహ, నిర్మాత హరీశ్, సంగీత దర్శకుడు సింజిత్, నటులు త్రినాథ్, రవివర్మ కూడా మాట్లాడారు.



# ది ప్యారడైజ్ నుంచి బ్లాస్టింగ్ అప్‌డేట్.. కొత్త రిలీజ్ డేట్‌తో రానున్న టీజర్


న్యాచురల్ స్టార్ నాని హీరోగా, యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా మంచి బజ్ ఏర్పడింది. తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు శ్రీకాంత్ ఓదెల అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ప్రస్తుతం 'ది ప్యారడైజ్' షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. చిత్రబృందం రాత్రింబవళ్లు శ్రమిస్తూ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నట్లు సమాచారం. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశాన్ని అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది.

# పారితోషికంగా 20కోట్లు?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ 5 హీరోయిన్లలో సాయిపల్లవి కచ్చితంగా ఉంటారు. ఇప్పటివరకూ సాయిపల్లవి రిజక్ట్ చేసిన సినిమాలు ఉన్నాయి గానీ, సాయిపల్లవిని రిజక్ట్ చేసిన సినిమాలు లేవు. దటీజ్ సాయిపల్లవి. ఆమెను మెప్పించాలంటే ముందు మంచి కథతో వెళ్లాలనేది దేశవ్యాప్తంగా ఉన్న దర్శకనిర్మాతల మాట.కథకు, పాత్రకూ తొలిప్రాధాన్యతనిచ్చే సాయిపల్లవి.. అసలు పారితోషికం ఎంత తీసుకుంటుంది? అనేది మాత్రం చాలామందికి తెలీదు. కానీ ప్రస్తుతం బీటౌన్ సమాచారం ప్రకారం నితేష్ తివారీ దర్శకత్వంలో ఆమె నటిస్తున్న 'రామాయణ' చిత్రానికి రెండు భాగాలకు గాను రూ.20 కోట్లను ఆమె రెమ్యునరేషన్‌గా అందుకుంటున్నదని తెలిసింది. అంటే సినిమా పదికోట్లన్నమాట. ఈ స్థాయి పారితోషికం అందుకునే తారలు ఇండియాలో అరుదు.

# అగధ ప్రచార జాతర

దర్శక,నిర్మాత ఎంఎస్ రాజు రూపొందించిన డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ'. కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్‌రెడ్డి ప్రధానపాత్రధారులు. ఆగస్ట్ 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా తెలంగాణలోని చారిత్రక, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ-పోచమ్మ దేవాలయంలో అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో ఈ చిత్ర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 'కొంతమేర అమ్మవారిపై ఆధారపడ్డ కథ ఇది. అనుకోకుండా బల్కంపేట అమ్మవార్ల ఆశీస్సులతో ప్రచారం మొదలవ్వడం ఆనందంగా ఉంది. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించాం.గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్ రానుంది' అని ఎంఎస్‌రాజు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా రాలేదు. ఈ తరహా కథలకు ఇదో ట్రెండ్ సెట్టర్ అవుతుంది. ఎంఎస్‌రాజు నిర్మించిన 'దేవి' సంచలన విజయం సాధించింది. 'అగధ' విషయంలో మళ్లీ ఆ చరిత్ర రిపీట్ కానుంది' అని నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు నమ్మకం వెలిబుచ్చారు. కథానాయిక కామాక్షి భాస్కర్ల ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చిత్ర సమర్పకులు అజయ్ కేఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్వీఎన్‌లతోపాటు నటులు సుబ్బరాజు, హీరో శ్రవణ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.





# ఉపాధ్యాయ హక్కుల సాధనకు సంఘటితంగా ముందుకు రావాలి.



**అర్జున్ సమాచారం జులై 27 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

తాండూరు మండలం రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భట్టారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత ఎనిమిది దశాబ్దాలుగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ వస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులందరూ సంఘంలో సభ్యత్వం తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో గత సంవత్సరం వేసవికాలంలో నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణలకు సంబంధించిన సంపాదిత సెలవులను ఇప్పటికీ మంజూరు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సంబంధిత మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు వెంటనే చర్యలు తీసుకుని ఆ సెలవులను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న కరువు భత్య బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు వేతన సవరణ సంఘం నివేదికను స్వీకరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్య నిధి, నూతన పెన్షన్ విధానం, సంపాదిత సెలవులు తదితర బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రవిబాబు, కృష్ణ గౌడ్, రాజేంద్రప్రసాద్, సంతోష్, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, సుకుమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో 'ప్రజావాణి' వెలవెల

### ఒక్క అర్జీ కూడా రాని వైనం

### సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో తగ్గుతున్న నమ్మకం

### అధికారుల అవగాహన లోపమే కారణమంటున్న స్థానికులు




**భీమారం (మంచిర్యాల) అర్జున్ సమాచారం, జూలై 27 :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువైంది. సోమవారం భీమారం మండల మండల అభిరుద్ధి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అర్జీదారులు లేక పూర్తిగా బోసిపోయి కనిపించింది. మండల స్థాయి అధికారులు అయిన ఎంపిడిఓ, మండల డిప్యూటీ తహశీల్దార్, అంగన్వాడీ సూపర్ వైసర్, సెర్ప్ సిసి, ఎన్ పిడిసిఎల్ జేఎల్ఎం , హౌసింగ్ ఏఇ, అగ్రి కల్చర్ అధికారులు ప్రజావాణి హాలులో సిద్ధంగా కూర్చున్నప్పటికీ, వినతులు సమర్పించడానికి ఒక్క బాధితుడు కూడా రాకపోవడం గమనార్హం.గతంలో ఇచ్చిన దరఖాస్తులకు సరైన స్పందన లభించకపోవడం, పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతోనే ప్రజలు ప్రజావాణికి రావడం తగ్గించేశారని స్థానికులు పేర్కొంటున్నారు. "ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా అధికారుల నుంచి సరైన సమాధానం రావడం లేదు, మళ్లీ మళ్లీ తిరగాల్సి వస్తోంది" అని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏ రోజున, ఏ సమయానికి జరుగుతుందో ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన ప్రచారం లేకపోవడం వల్లనే అర్జీదారులు రావడం లేదని విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తూ, ప్రజల్లో ఈ కార్యక్రమంపై మళ్లీ నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భీమారంలో జులై 27 నుండి 'విత్తన మేళా'

### నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సద్వినియోగం చేసుకోవాలి: మండల వ్యవసాయాధికారి

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 27 :**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులోకి తెచ్చేందుకు భీమారం రైతు వేదిక ప్రాంగణంలో ఈ నెల జులై 27 నుండి 29 వరకు (మూడు రోజుల పాటు) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక 'విత్తన మేళా' నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు.ఈ మేళాలో రైతులకు అత్యంత నాణ్యమైన, ప్రభుత్వం ద్వారా ధృవీకరించిన కందులు, పెసర్లు మరియు వివిధ రకాల కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అంతేకాకుండా, పంటల ఎదుగుదలకు ఉపయోగపడే నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను సైతం ఒకే చోట సరసమైన ధరలకు రైతులకు అందిస్తున్నట్లు వివరించారు.కావున భీమారం మండలంలోని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మేళాను జయప్రదం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.



# ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్, జూలై 27, (అర్జున్ సమాచారం ప్రతినిధి).**




ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలోఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురుసభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత,వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది. పోర్టల్ డిజైన్, సాంకేతిక లోపాలు, వాటి వల్ల ప్రజలకు లేదా ప్రభుత్వానికి ఎదురైన సమస్యలనుకూడా పరిశీలించనుంది.అనధికార లావాదేవీలు, రెవెన్యూ నష్టానికి దారితీసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్న ఎస్ఈటీ, ఈ వ్యవహారంలో విదేశీ సంస్థల ప్రమేయం ఉందా అనే కోణాన్ని కూడాపరిశీలించనుంది. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుంది. అవసరమైతే మధ్యంతర నివేదికలను కూడాఅందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక విచారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడింది.

# ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

### మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని డిమాండ్.. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు హెచ్చరిక

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27**




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్పుల గట్టయ్య, మండల అధ్యక్షుడు కాసిపేట సాంబన్న, తెలంగాణ విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి మాట్లాడారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు వాటిని పూర్తిగా విస్మరించిందని వారు ఆరోపించారు. ఉద్యమకారుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, ఎన్నికల హామీలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని విమర్శించారు.కేకే కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, రూ.1000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మంథని సాయికుమార్, మంథని సంపత్, రొద్ద లింగన్న, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, నామని ప్రదీప్, కుడుదుల లక్ష్మీనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

### మూతపడిన హాస్టళ్లను వెంటనే ప్రారంభించి విద్యార్థినులకు న్యాయం చేయాలని డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27**

మంథని బీసీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మంథని మండల కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.హాస్టల్‌లో సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులకు హాస్టల్ తాళాలు వేసి మూసి ఉండటం కనిపించిందన్నారు. మంథనిలో వరుసగా హాస్టళ్లు మూతపడటానికి హాస్టల్ వార్డెన్లు, జిల్లా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్న అధికారులు విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మంథనిలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైనప్పటికీ హాస్టళ్లు మూసి ఉండడం దారుణమని, అడ్మిషన్లు జరుగుతున్న సమయంలో హాస్టళ్లకు తాళాలు వేసి ఉంటే విద్యార్థులు ఎలా చేరుతారని అధికారులను ప్రశ్నించారు.



మంథనిలోని ఎస్సీ బాలికల హాస్టల్ కూడా ఇదే పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రంలోనే హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. మంత్రి వెంటనే స్పందించి మంథని నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్‌కుమార్‌తో పాటు అఖిల్, మహేందర్, కిరణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నూర్ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు

### శాలువాతో సత్కరించిన సర్పంచ్ చిందం మహేష్.. గ్రామాభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 27**

పెద్దపల్లి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు సోమవారం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పనులు, ప్రజలకు మెరుగైన సేవలందించడం, స్థానిక సమస్యల పరిష్కారంలో జిల్లా పరిషత్ నుంచి పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ చిందం మహేష్ డిప్యూటీ సీఈవోను కోరారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.